మాధవరం కృష్ణారావుకే మా మద్దతు..

- ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో ఎమ్మెల్యే కృష్ణారావు ఎన్నికల ప్రచారం
- ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

సిండికేట్ బ్యాంక్‌కాలనీ రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, నవంబర్ 3 : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తొలుత శంకర్ ఎన్‌క్లేవ్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి స్వర్ణదామనగర్, మైత్రీవన్‌కాలనీ, సాయి కృష్ణకాలనీ, రాంరాజ్‌కాలనీ, ఆనంద్‌కాలనీ, గౌరీనగర్, సమతానగర్ కాలనీలకు చెందిన సంఘాల ప్రతినిధులు, మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో చేసిన అభివృద్ధి పనులను వివరించిన కృష్ణారావు.. ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం హెచ్ఏఎల్ పార్క్ వద్ద నిర్వహించిన సమావేశానికి హెచ్ఏఎల్‌కాలనీ, ఆర్ఆర్‌నగర్, ఆరాధ్ టౌన్ షిప్, టీచర్స్‌కాలనీ, పీవీ ఎన్‌క్లేవ్, సాయి నారాయణపురి కాలనీ, రాంరెడ్డి కాలనీ, వైశ్యా బ్యాంక్ ఆఫీసర్స్‌కాలనీకి చెందిన ప్రతినిధులు, వార్డు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎస్సీ బస్తీ, బృందావన్‌కాలనీ, శాంతినికేతన్‌కాలనీ, యాదిరెడ్డికాలనీ, తిరుమల కాలనీ, యాదవబస్తీలకు చెందిన ప్రతినిధులు, సిండికేట్ బ్యాంక్ కాలనీ, ఎల్బీనగర్, హస్మత్‌పేట ఎస్సీ బస్తీలో నిర్వహించిన సమావేశాలకు కాలనీల ప్రతినిధులు, మహిళలు భారీగా తరలివచ్చి బతుకమ్మ, బోనాలు, హారతులిచ్చి.. బొట్టుపెట్టి స్వాగతం పలికారు. అనంతరం హస్మత్‌పేట మోడల్ మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి మహిళలు, హస్మత్‌పేట వాసులు, లయన్స్ టౌన్ కాలనీలకు చెందిన మహిళలు, సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. అన్ని బస్తీల్లో కృష్ణారావుకు ప్రజలు మద్దతు తెలిపారు. అన్ని బస్తీల ప్రజలు హారతులు, బతుకమ్మ, బోనాలతో కృష్ణారావుకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు నరేందర్‌గౌడ్, బల్వంత్‌రెడ్డి, సయ్యద్ ఎజాజ్, ఇర్ఫాన్, హరినాథ్, మక్కల నర్సింగ్, కర్రె లావణ్య, రాజేశ్వరీ, లలితతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 3 : పదేండ్ల కాలంలో కూకట్‌పల్లిలో జరిగిన అభివృద్ధి కండ్లముందే కనబడుతుందని.. చేసిన పనులను చూసి ఈ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో మూసాపేట డివిజన్‌కు చెందిన ప్రదీప్ యాదవ్‌తో పాటు 500 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తదితరులున్నారు.

మహిళాసాధికారతకు కృషి..

సీఎం కేసీఆర్ పాలనలో మహిళా సాధికారత దిశగా పని చేయడం జరిగిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం బాలాజీనగర్ డివిజన్‌లో మహిళలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించిందన్నారు.

కాలనీ సంఘాల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ప్రదీప్ యాదవ్ తదితరులు

కూకట్‌పల్లిలో స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ దాఖలు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 3 : కూకట్‌పల్లి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ ఆఫీస్‌లో మొదటిరోజు ఒక నామినేషన్ దాఖలైనట్లు ఆర్‌వో టి.శ్యాంప్రకాశ్ తెలిపారు. శుక్రారం చలిక చంద్రశేఖర్ అనే వ్యక్తి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీస్‌లో నామినేషన్ దాఖాలు చేసేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. అభ్యర్థులతో పాటు మరో నలుగురికి మాత్రమే రిటర్నింగ్ ఆఫీస్‌లోకి అనుమతి ఉంటుందన్నారు. ఎన్నికల నియమావళికి అభ్యర్థులు సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓల్డ్ బోయిన్‌నల్లిలో ప్రచారం ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో బోయిన్‌పల్లి మెయిన్ రోడ్డుపై పోలీసులు ఎమ్మెల్యే వాహనాన్ని ఆపి తనిఖీలు చేశారు. వాహనంతో పాటు వెంటనున్న వ్యక్తులను తనిఖీలు చేశారు. తనిఖీలలో ఏమీ లభించకపోవడంతో వాహనాన్ని అక్కడినుంచి పంపించారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 3

యువకుడు అదృశ్యం

పవన్ (ఫైల్)

బాలానగర్, నవంబర్ 3 : అప్పుల బాధతో ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కె. భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం..బాలానగర్‌లో నివాసముండే పులి పవన్ (26) సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిగా పని చేస్తున్నాడు. రోజు మాదిరిగానే గురువారం ఉదయం 10.30 గంటలకు ఇంటి నుంచి బయలుదేరి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. పవన్ తన స్నేహితుడికి ఐయామ్ గివింగ్ అప్ అని మెసేజ్ పంపాడు. ఆ మేసేజ్‌ను పవన్ స్నేహితుడు పవన్ సోదరుడు సునిల్‌కి పంపించాడు. ఈ నేపథ్యంలో సునిల్ వెంటనే తన అన్న పవన్‌కు ఫోన్ చేయగా స్విచ్ఛ్ ఆఫ్ అని వచ్చింది. అంతకు ముందు రోజు అప్పుల విషమై తండ్రి పవన్‌ను మందలించాడు. అప్పుల బాధ, తండ్రి మందలించాడన్న ఆవేధనతో పవన్ కలినిపించకుండా పోయాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రజలకు లబ్ధి

బాలానగర్, నవంబర్ 3 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు లబ్ధి చేకూరనుందని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పతేనగర్ డివిజన్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్, సత్యసాయినగర్, భవానినగర్, హెచ్‌పీరోడ్డు, ప్రాంతాలలో కరపత్రాలు పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కంచి బిక్షపతి, తిరుపతి, సుదర్శన్‌రెడ్డి, మల్లేష్, కవిత, వెంకటేశ్, మహేష్, నారాయణ, యాదగిరి, అంబటి శ్రీను, అశోక్, సురేందర్‌నాయుడు, సందీప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపు కోసం ఇంటింటి ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని శ్రీశ్రీనగర్, రాజీవ్‌గాంధీనగర్, ఎన్టీఆర్‌నగర్‌లలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాలానగర్ డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారావు ఎంతో కృషి చేశారని తెలిపారు. బాలానగర్ డివిజన్‌లో అనేక దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన వారిని ఆదరించండి..

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 3 : గోపాల్‌నగర్ కాలనీని అభివృద్ధి చేసిన మాధవరం కృష్ణారావును మరోసారి ఆశీర్వదించాలని కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపు కోసం గోపాల్‌నగర్ కాలనీలో ఇంటింటికి ప్రచారం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, వెంకటేశ్వర్‌రావు సురేశ్‌రెడ్డి, రాజేశ్ రాయ్, నరసింగరావు, గోపాల్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కార్యకర్తలు, మహిళా నేతలున్నారు.

కృష్ణారావుకు భారీ మెజార్టీని అందించాలి..

కష్టాలలో అండగా ఉండే మాధవరం కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు వాసుదేవ రావు, సంతోష్, ప్రభాకర్, బొట్టు విష్ణు ఉన్నారు.

గోపాల్‌నగర్‌లో ఇంటింటికి ప్రచారంలో కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు

కృష్ణారావుకు హ్యాట్రిక్ విజయం అందించాలి..

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 3 : కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని బాలాజీనగర్ కార్పొరేటర్ శిరీషాబాబురావు కోరారు. కేపీహెచ్‌బీ కాలనీ, బాలాజీనగర్ డివిజన్‌లలో ఇంటింటికి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రభాకర్‌గౌడ్, వెంకటేశ్‌చౌదరి, నాగరాజు, పవన్‌కుమార్ ఉన్నారు.

కృష్ణారావును గెలిపించుకుందాం..

మూసాపేట, నవంబర్3: ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకుడు కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావును భారీ మోజార్టీతో గెలిపించాలని మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ అన్నారు. కృష్ణారావుకు మద్దతుగా శుక్రవారం డివిజన్ పరిధిలోని మోతినగర్, మూసాపేట యాదవబస్తీలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, డివిజన్ పరిశీలకులు నరేంద్ర ఆచార్య, మాజీ కౌన్సిలర్ సి.హెచ్. సత్యనారయణ, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జిల్లా గోపాల్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్, అయిలయ్య యాదవ్, ఇనుగంటి రాజు, రమేష్ యాదవ్, నాగుల సత్యం, వెంకటేష్, రవి సింగ్, తుకారాం, విష్ణు, రాము, అరుణ్, జైరాజ్ పాల్గొన్నారు.

కూరగాయల వ్యాపారిని కారు గుర్తుకే ఓటు వేయాలని కోరుతున్న తూము శ్రావణ్‌కుమార్, బీఆర్ఎస్ నేతలు

భవానీగనర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

రాజీవ్‌గాందీనగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

కూకట్‌పల్లిలో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ సత్యనారాయణ, బీఆర్ఎస్ నేతలు

కేపీహెచ్‌బీ కాలనీలో ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ శిరీషాబాబురావు, బీఆర్ఎస్ నేతలు

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా హాస్పిటల్ గ్లోబల్ ఐ హాస్పిటల్, కూకట్‌పల్లి, హైదరాబాద్‌లో తేది: 21-02-2010 నుండి డిసెంబర్ 31 2018 వరకు ఉన్న పేషెంట్స్ ఫైల్స్ తొలగించుచున్నాము.

హాస్పిటల్ మేనేజ్‌మెంట్
గ్లోబల్ ఐ హాస్పిటల్
ప్లాట్ నం. 197, రోడ్ నెం.1,
కె.పి.హెచ్.బి.కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్ – 500072. ఫోన్: 8008228811